క్లుప్తంగా

నాయకుడి మృతికి నివాళులు



వెంకటరంగం మృతదేహానికి నివాళులర్పిస్తున్న హనిమిరెడ్డి

జే.పంగులూరు: మండల పరిధిలోని ముప్పవరం గ్రామానికి చెందిన మాజీ పాలకేంద్రం అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కామేపల్లి వెంకటరంగం (70) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి వెంకటరంగం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరంగం మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి, సర్పంచ్ రౌతు సాంబశివరావు, ఎంపీటీసీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీ స్వాధీనం

బల్లికురవ: పర్మిట్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న స్లాబుల లారీని శుక్రవారం రాత్రి మైన్స్ విజిలెన్స్ ఏడీ వీరేష్ అదుపులోకి తీసుకున్నారు. వేమవరం జంక్షన్ సమీపంలో తనిఖీలో భాగంగా అనుమతి లేనట్లుగా గుర్తించారు. లారీని స్థానిక పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. పర్మిట్ లేకుండా గ్రానైట్ స్లాబులు, మీటరు రాళ్లు తరలించటం చట్టరీత్యా నేరమన్నారు.

నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా



తోఫా అందజేస్తున్న ఫౌండేషన్ అనిల్‌కుమార్

చీరాల రూరల్: పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కొంతమంది ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతిఏటా క్రమం తప్పకుండా నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు చెప్పారు. రంజాన్ పండుగ ప్రేమ, జాలి, దయకు ప్రతీకలుగా నిలుస్తాయని చెప్పారు. తమకున్న దానిలోనే పేదలను ఆదుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.



అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డికి తమ మద్దతు తెలుపుతున్న మేదరమెట్ల, తిమ్మనపాలెం వలంటీర్లు



మార్టూరు ఎంపీడీవోకు రాజీనామా లేఖ ఇస్తున్న వలంటీర్లు



అద్దంకి: జ్యోతి హనుమంతరావుతో రాజీనామా చేసిన వలంటీర్లు

మేమంతా జగనన్న వెంటే నడుస్తాం

- మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామాలు
- కూటమి నాయకుల మాటలతో మనస్తాపం

మేదరమెట్ల: స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వలంటీర్ల మీద విషం చిమ్మిన కూటమి నాయకులు, పచ్చ మీడియా మాటలకు మనస్తాపం చెందిన వలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. మేమంత సీఎం జగన్ మోహన్‌రెడ్డి వెంట నడుస్తామని వలంటీర్లు పేర్కొంటున్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, తిమ్మనపాలెం గ్రామాలకు చెందిన వలంటీర్లు శుక్రవారం తమ పదవులకు రాజీనామాలను చేసి అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలసి తమ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని వారికి సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తద్వారా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, యర్రబాలెం సర్పంచ్ బీ.నాగరాజు, తిమ్మనపాలెం మాజీ సర్పపంచ్ ఏ. దయానంద్, వలంటీర్లు పాల్గొన్నారు. తిమ్మనపాలెం గ్రామానికి చెందిన తొమ్మిది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సంబంధిత అధికారికి అందజేశారు.



పోలూరులో రాజీనామా చేస్తున్న వలంటీర్లు



రాజీనామా చేసిన ఏల్చూరు వలంటీర్లు

నాగులపాడు సచివాలయ పరిధిలో 12 మంది..

అద్దంకి రూరల్: మండలంలోని నాగులపాడు సచివాలయ పరిధిలోని 12 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. వీరిలో నాగులపాడు గ్రామానికి చెందిన 8 మంది వలంటీర్లు, వేలమూరిపాడుకు చెందిన నలుగురు వలంటీర్లు రాజీనామాలు చేశారు. అనంతరం వలంటీర్లు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావును కలిసి సంఘీభావం తెలిపారు.

మార్టూరులో 39 మంది వలంటీర్ల రాజీనామా..

మార్టూరు: ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వలంటీర్లను కించపరుస్తూ వారి మనోభావాలను దెబ్బతీసినందుకు నిరసనగా మండలంలో శుక్రవారం 22 మంది గ్రామ వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో జి నితిన్‌కు ఆయన కార్యాలయంలో అందజేశారు. చిమ్మిరిబండ గ్రామానికి చెందిన 11 మంది వలంటీర్లు జంపని వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎంపీడీవోకు రాజీనామా పత్రాలను అందజేశారు. అదేవిధంగా జొన్నతాళి గ్రామానికి చెందిన 8 మంది, రాజుపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు వలంటీర్లు రాజీనామా అందజేశారు. నాగరాజు పల్లి సర్పంచ్ డాక్టర్ నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన 17 మంది వలంటీర్లు ఎంపీడీవోకు రాజీనామా లేఖలను అందించారు.

చినగంజాం మండలంలో 28 మంది..

చినగంజాం: మండలంలోని సంతరావూరు గ్రామంలో 21 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. తమ రాజీనామాలను గ్రామ కార్యదర్శి కృపారావుకు సమర్పించారు. కేవీ సుబ్బారావు చౌదరి ఆధ్వర్యంలో తాము రాజీనామాలను అందజేసినట్లు వలంటీర్‌లు తెలిపారు. అదే విధంగా మండలంలోని కడవకుదురు 2 సచివాలయంలో ఆరుగురు, సచివాలయం-1 పరిధిలో ఒకరు రాజీనామా చేశారు. లేఖను ఎంపీడీఓ యూబీ వరప్రసాద్‌కు సమర్పించారు. రాజీనామాలు సమర్పించిన వారిలో కే నరేష్, పీ నాగార్జున, సీ నవీన్, సీ సురేఖ, ఆర్ యలమయ్య, ఏ మహేష్ బాబు, కే నాగార్జున ఉన్నారు.



సంతరావూరులో గ్రామ కార్యదర్శికి రాజీనామా అందిస్తున్న వలంటీర్లు



ఎంపీడీఓ వరప్రసాద్‌కు రాజీనామాలు సమర్పిస్తున్న కడవకుదురు వలంటీర్లు

యద్దనపూడిలో 11 మంది..

యద్దనపూడి: గడిచిన ఐదేళ్ల కాలంలో ఈ రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి రాష్ట్రంలో తెచ్చుకునేందుకు మేమంతా సిద్ధమంటూ మండలంలోని పలు గ్రామాల్లో వార్డు సచివాలయ వలంటీర్లు శుక్రవారం తమ రాజీనామాలను ఆయా గ్రామ సచివాలయాల్లో అందజేశారు. పోలూరు సచివాలయంలో 14 మంది, విజనంపాడులో 4, పూనూరులో 11 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఇక నుంచి మేము జగనన్నకు అండగా ఉంటూ పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ గెలుపుకూ మేమంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

ఏల్చూరులో 8 మంది వలంటీర్లు..

అద్దంకి రూరల్: సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు-3 సచివాలయ పరిధిలోని 8 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. తమపై చంద్రబాబు నాయుడు చేసినా వ్యాఖ్యలకు మనస్తాపానికి గురై వలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు.

వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సిద్ధం



వెంకటేష్‌కు మద్దతునిస్తున్న కావూరివారిపాలెం ప్రజలు, యువత

- మద్దతు తెలిపిన కావూరివారిపాలెం నాయకులు

చీరాల: వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను గెలిపించేందుకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు, యువత, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ మద్దతు ప్రకటిస్తున్నారు. 2024 ఎన్నికల్లో చీరాల సీటుతో పాటుగా సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా చేసుకుని పార్టీ కార్యకర్తలు, నేతలు సిద్ధం అవుతున్నారు. శుక్రవారం చీరాల మండలంలోని కావూరివారిపాలెం తులసీ నగర్‌కు చెందిన నాయకులు ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజలందరికి సంక్షేమ పథకాలు మళ్లీ అందాలన్నా.. రాష్ట్రం అన్నీ రంగాల్లో బాగుపడాలంటే జగనన్నను సీఎంగా, చీరాల ఎమ్మెల్యేగా వెంకటేష్‌ను గెలిపించుకు తీరుతామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతం, తన విజయానికి సైనికుల్లా పనిచేయాలని వెంకటేష్ సూచించారు.

ఏప్రిల్ 15 నుంచి చేపల వేట నిషేధం

చినగంజాం: తూర్పు బంగాళఖాతం సముద్రంలో ఈ నెల 15 నుంచి చేపట వేట నిషేధం విధించినట్లు కారంచేడు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఎం రవీంద్ర శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రాదేశిక జలాల్లో 2024 ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులు పాటు సముద్రంలో మర, యాంత్రిక పడవల ద్వారా చేపల వేట చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వివిధ చేప, రొయ్య జాతుల సంతానోత్పత్తి (గుడ్లు పెట్టే సమయం) కాలంలో తల్లి చేపలు, తల్లి రొయ్యలను సంరక్షించడం ముఖ్య లక్ష్యమన్నారు. వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం, తద్వారా సముద్ర మత్స్యసంపద సుస్థిరత సాధించడం, మత్స్యకారుల జీవనాభివృద్ధి చేసుకోవడం అని పేర్కొన్నారు. చీరాల, వేటపాలెం, చినగంజాం మండల మత్స్యకారులు సముద్రంలో ఎటువంటి వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించాలని కోరారు. మత్స్యకారులు ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ఆయా బోట్ల యజమానులు ఏపీ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం ప్రకారం శిక్షార్హులు అని చెప్పారు. వారి బోట్లను, బోట్లలో ఉండే మత్స్య సంపదను స్వాధీనం చేసుకోవడమే కాక జరిమానా విధిస్తారన్నారు. డీజిల్ ఆయిల్ రాయితీ, ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయితీ సౌకర్యాలను నిలుపుదల చేస్తారని చెప్పారు. వేట నిషేధ సమయంలో కచ్చితంగా ఆమలు చేసేందుకు మత్స్యశాఖ కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేశామని మత్స్యకారులు సహకరించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి



ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తితో మాజీ సర్పంచ్ రమాదేవి

వేటపాలెం: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపు కోసం కృషిచేస్తానని మాజీ సర్పంచ్ కర్నూరపు రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మాజీ సర్పంచ్ రమాదేవి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కలసి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. పార్టీ గెలుపు కోసం వేటపాలెం ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపు కోసం కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని తిరిగి అధికారంలోకి తేవడాని కృషిచేయాలన్నారు. ప్రభుత్వం, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసిందని గుర్తుచేశారు. అటువంటి నాయకులు సీఎం జగన్‌ను తిరిగి సీఎంగా చేసుకోవడానికి మనమందరం కృషిచేయాలని పిలుపునిచ్చారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, దంతం హనుమంతరావు, చంద్రమోహన్ ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



సీహెచ్ లావణ్య, 429, ఎంపీసీ



డీ వర్షిత, 830, ఎంపీసీ



జీ నవ్య, బైపీసీ, 825



వీ సుప్రియ, ఎంపీసీ, 444



జే కేశవ, 870, హెచ్ఈసీ



సాయిశ్రీ, 913, సీఈసీ



కే సాగరిక, 912, సీఈసీ



రత్నపాల్, 837, బైపీసీ



శ్రీనివాసరాజు, 818, ఎంపీసీ

అద్దంకి: ఇంటర్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శింగరకొండ సమీపంలోని గురుకుల బాలిక కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం 94 మంది పరీక్షలు రాయగా 51మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బైపీసీలో ఎలిబెత్‌రాణి 611/1000, సీఈసీలో ఎం నవ్య 825/1000, హెచ్ఈసీలో జే కేశవ 870/1000, సాధించి తమ సత్తా చాటారు.

గురుకుల బాలిక కళాశాల..

సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో రెండో సంవత్సరం ఇంటర్‌లో 69 మంది పరీక్షలు రాయగా 65 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో సుప్రియ 444 మార్కులు, బైపీసీలో నవ్య 419, జూనియర్ ఇంటర్లో మొత్తం 64 మంది పరీక్షలు రాయగా వారిలో 61 మంది ఉతీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి తెలిపారు. వారిని అధ్యాపక సిబ్బంది అభినందించారు.

సంతమాగులూరు (అద్దంకి): ఇంటర్ ఫలితాల్లో మండలంలోని ఏల్చూరు కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినిలు ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరంలో 16 మంది పరీక్ష రాయగా అందులో 11 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరం 18 మంది పరీక్షరాయగా అందులో 10 మంతి ఉత్తీర్ణులయ్యారు. వీరిలో రెండో సంవత్సరంలో డీ వర్షిత 830/1000 సాధించగా, మొదటి సంవత్సరంలో సీహెచ్ లావణ్య 429 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు.

బల్లికురవ విద్యార్థుల హవా..

బల్లికురవ: ఇంటర్మీడియేట్ ఫలితాల్లో బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కుల కైవసంతో సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ అనిల్ కుమార్ శుక్రవారం తెలిపారు. మొదటి సంవత్సరంలో సీఈసీ, బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో 38 మంది పరీక్షలకు హజరుకాగా 21 మంది పాసయ్యారని రెండవ సంవత్సరంలో 31 మంది పరీక్షలకు హాజరు కాగ 21 మంది పాసైనట్లు ప్రిన్సిపల్ వివరించారు. వీరిలో సీఈసీలో పీవీడీ సాయిశ్రీ 913 మార్కులు, కే సాగరికకు, 912 మార్కులు బైపీసీ నుంచి ఎస్ రత్నపాల్ 837 మార్కులు, ఎంపీసీ నుంచి జీ. శ్రీనివాసరాజు 818 మార్కులు సాధించారు. కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఎంఈసీ గ్రూపులో మొదటి సంవత్సరంలో 23 మందికి ఐదుగురు రెండో సంవత్సరంలో 17 మందికి ఏడుగురు బాలికల పాసైనట్లు ప్రిన్సిపల్ కె. సరళకుమారి వివరించారు.

యద్దనపూడిలో..

యద్దనపూడి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ సత్తా చాటారు. శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన జూనియర్ ఎంపీసీలో ఎమ్. ధరణి 440, సీనియర్ ఎంపీసీలో ఎమ్. చైతన్య 944, జూనియర్ బైపీసీలో డి. కీర్తన 407 సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఎంపీసీలో భవానిశంకర్ 400, సీనియర్ ఎంపీసీలో ఆఫ్రోజ్ 920 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలోని విద్యార్థులను ఎంఈఓ గోపి, ప్రిన్సిపాల్ ప్రమీలా, రత్నకుమారి అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంపై పెరుగుతున్న ఆసక్తి

ఇంకొల్లు (చినగంజాం): ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాడు రైతు భరోసా కేంద్రంలో రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులందరూ ప్రస్తుత పంట కాలము అయిపోగానే నవధాన్యాల పచ్చిరొట్ట విత్తనాలను భూమిలో చల్లుకొని కలియ దున్నాలని, విత్తనాలు చల్లుటకు ప్రత్యేక తయారీ పద్ధతి రైతు సాధికార సంస్థ అమలు చేస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రంలో 100 కిట్లు తయారు చేయిస్తామని అప్పారావు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం భవిష్యత్‌లో పెద్ద విప్లవంగా సాగుతుందని ఆయన పేన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి బీ వెంకటస్వామి, ఐసీఆర్పీలు బీ చిన్న, నవ్య, చెంచయ్య, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

చెరువులకు ఉరకలు పెడుతున్న నీరు



నీటితో కళకళలాడుతున్న కారంచేడు కొత్తచెరువు

కారంచేడు: కొమ్మమూరు కాలువ నుంచి విడుదల అయిన తాగునీటి చెరువులకు పంపింగ్ చేయడంలో సంబంధిత అధికారులు, పాలకులు నిమగ్నమయ్యారు. బుధవారం మండలంలోకి ప్రవేశించిన తాగునీటిని మండలంలోని కొమ్మమూరు కాలువ అనుకొని ఉన్న కారంచేడు, కుంకలమర్రు, స్వర్ణ, రంగప్పనాయుడువారిపాలెం గ్రామాల్లోని చెరువులకు నీటిని పంపింగ్ చేస్తున్నారు. వీటితో పాటు సమీప గ్రామాల చెరువులకు కూడా తాగునీటిని అందించేందుకు అధికారులు ముమ్మరంగా పనిచేస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు దగ్గరుండి చెరువులను నింపుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగైదు రోజుల్లో చెరువులను పూర్తిగా నింపుకోవడానికి పనులు ముమ్మరంగా సాగుతున్నారు. తాగునీటి వృథా కానివ్వకుండా ఉండేందుకు నీటిపారుదల శాఖ అధికారులతో పాటు, ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలు కాలువలను పరిశీలిస్తున్నారు. తూముల ద్వారా నీటి వృథాను అరికట్టామని అధికారులు చెబుతున్నారు. మంచి వేసవి సమయంలో కాలువకు తాగునీటిని విడుదల చేయడం వలన కొమ్మమూరు ఆయకట్టు కింద ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా వాడుకోవాలన్నారు.

వాడరేవుకు పోటెత్తిన పర్యాటకులు



వాడరేవు తీరంలో కిక్కిరిసి ఉన్న పర్యాటకులు



పర్యాటకులకు సూచనలిస్తున్న పోలీసులు

చీరాల టౌన్: మండల పరిధిలోని వాడరేవు సముద్ర తీరం శుక్రవారం పర్యాటకులతో కిక్కిరిసి పోయింది. ముస్లింలకు అతిపెద్ద పండుగైన రంజాన్ పండుగ అనంతరం ముస్లింలు కుటుంబ సభ్యులతో కలిసి సముద్ర స్నానాలు ఆచరిస్తుంటారు. దీంతో ఓడరేవుకు పోటెత్తగా తీరం అంతా కోలాహలంగా మారింది. ముస్లింలు తమ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు వాడరేవు తీరానికి చేరుకున్నారు. చిన్నారులు, యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ సముద్రంలో స్నానమాచరించి ఆనందోత్సాహాలతో సందడి చేశారు. చీరాల వాడరేవు తీరానికి పర్చూరు, అద్దంకి, పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నర్సరావుపేట, సత్తెనపల్లి, ప్రత్తిపాడు, గుంటూరు ప్రాంతాలకు చెందిన ముస్లింలు తమ కుటుంబ సభ్యులతో వాడరేవు చేరుకుని స్నానాలు ఆచరించారు. రూరల్ సీఐ ఎన్.సత్యనారాయణ, రూరల్ ఎస్సై శివకుమార్, మెరైన్ పోలీసులు, ఏఆర్ పోలీసులు, సివిల్ పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. సముద్రంలో లోతుకు ఎవ్వరిని వెళ్లనివ్వకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయించారు. వాచ్ టవర్, ఏఈటీ వాహనం, మైక్ అనౌన్స్‌లు చేపట్టారు. పర్యాటకులకు పోలీసులు పలు సూచనలు చేశారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



పర్చూరులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పర్చూరు (చినగంజాం): పర్చూరులోని లక్ష్మీపురం, అద్దంకమ్మ మన్యంలో పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన సీఎం వైఎస్ జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్చూరు ఎమ్మెల్యేగా యడం బాలాజీని, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాతల సాయంతో మరింత సేవలు

ఇంకొల్లు (చినగంజాం): దాతలందిస్తున్న సాయంతో రోగులకు మరిన్ని ఉత్తమ సేవలందించేందుకు వీలుంటుందని ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అంజలి అన్నారు. శుక్రవారం ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చీమకుర్తి మిడ్ వెస్ట్ గ్రానైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున అధినేత అంబటి శ్రీనివాస్ ఆసుపత్రికి మూడు బెడ్‌లు, ఒక స్ట్రెచర్, ట్రాలీ, పరీక్షలు నిర్వహించే టేబుల్, ఆఫీస్ టేబుల్, సెలైన్ స్టాండులు అందజేశారు. డాక్టర్ అంజలీ , డాక్టర్ భానుప్రకాష్, సీహెచ్ఓ కోటేశ్వరరావు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.